

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,1 సెప్టెంబర్ 2025

8 పేజీలు


## సొసైటీ నేతలు
# రైతులకు సేవ చేయాలి

**- కేంద్ర మంత్రి వర్మ ,డిప్యూటీ స్పీకర్ రఘురామ,రాజ్యసభ సభ్యుడు 'పాకా'**





**పాలకోడేరు,మేజర్‌న్యూస్ :** సహకార సంఘాలు ద్వారా రైతులకు సేవచేసే అవకాశం వచ్చిందని, దాన్ని నాయకులు సద్వినియోగం చేసుకోవాలని రాజ్యసభ సభ్యుడు పాకాసత్యనారాయణ, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ,డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు ఉపదేశించారు. పాలకోడేరు సొసైటీకి త్రిసభ్య కమిటీ చైర్మన్‌గా ఎంపికైన కొత్తపల్లి నాగరాజుకు ఆదివారం జరిగిన అభినందన సభలో ముఖ్య అతిధులుగా ఉండి శాసన సభ్యులు అధ్యక్షతన అభినందన సభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ పాలకోడేరు సొసైటీకు 110 సంవత్సరాల చరిత్ర ఉందని, ఎందరో లబ్ధప్రతిష్టులు చైర్మన్‌లుగా పని చేశారని వారి ఆశయాల బాటలో నడవాలనిఉద్బోధించారు.ఈసందర్బంగా నూతనంగా ఎన్నుకోబడిన బ్యాంక్ చైర్మన్ కొత్తపల్లి నాగరాజు కమీటీ సభ్యులు పాల నగగంగాధర్, అప్పారావు లచే ప్రమాణస్వీకారం చేయించారు.నూతనంగా ఎన్నుకోబడిన సొసైటీబ్యాంక్ అధ్యక్షులు కొత్తపల్లి నాగరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే రఘు రామ కృష్ణంరాజు గారు తనపై నమ్మకము ఉంచి ఇచ్చిన ఈ బాధ్యత పదవిని సమర్థవంతంగా పనిచేస్తానని గతములో కూడా చైర్మన్‌గా పనిచేసినఅనుభవంతనకు ఉన్నదని సకాలంలో రైతులకు అందుబాటులో ఉంటూ ఎరువులు, పురుగుమందులతో పాటు పెట్టు బడులకు అవసరమైనరుణాలు రైతులకు అందచేస్తాం అని అన్నారు.ఈ అభినందనసభకువిచ్చేసిన అతిరథ మహారథులు ఏపిఐఐసి ఛైర్మన్ మంతెన రామరాజు ఆప్కాస్ డిసిసిబి చైర్మన్‌గన్ని వీరాంజనే యులు ఫైనాన్స్ మహిళ కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత క్షత్రియ కార్పోరేషన్ చైర్మన్


- తరువాయి 2లో..


# గణేష్ నిమజ్జనంలో అపశృతి
## - నలుగురు మృతి













**- గాయపడిన ఆరుగురు ఆసుపత్రికి తరలింపు**

**- తూర్పుతాళ్ళులో పెను విషాధం**

**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** మండలం లోని తూర్పుతాళ్ళు గ్రామంలో ఆదివారంగణేష్ నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన ఊరేగింపులో అపశృతి చోటు చేసుకుంది.ట్రాక్టర్ బోల్తా పడి నలుగురు మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.మృతులను తూర్పుతాళ్ళు గ్రామానికి చెందిన తిరుమల నరసింహమూర్తి, జి.మురళి, ఇమన సూర్యనారాయణ, దినేష్‌గా గుర్తించారు. గాయపడిన వారిని నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మొగల్తూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఆసుపత్రికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీఇచ్చారు.ఏఎస్‌పి భీమారావు, డీఎస్పీ శ్రీవేదపరిస్థితిని సమీక్షిస్తున్నారు.



# నిలకడగా గోదావరి

**- రెండో ప్రమాద హెచ్చరిక విరమణ**



**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** గ్రామాలకు వరద పోటెత్తి నాలుగు రోజులు గడిచినప్పటికీ గోదావరి వరద ఒక్కొ అంగుళం మేరకు తగ్గి ఉధృతంగా ప్రవహిస్తోంది.భద్రాచలం వద్ద ఆదివారం మధ్యాహ్నం 12గంట కు 48 అడుగులకు చేరి రెండవ ప్రమాద హెచ్చరిక తో నిలకడగా ప్రవహిస్తున్న గోదావరి నది రాత్రి 7 గంటల వరకు 47.90 అడుగులకు నీటిమట్టం చేరింది.జల దిగ్బంధంలో ఉన్న 25 గ్రామాలకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.కోయిదా,యడవల్లి,నార్లవరం,చిగురు మామిడి ,రేపాక గొమ్ము,తాట్కూర్ గొమ్ము,రుద్రంకోట రహదారులు నీట మునిగి రాకపోకలు స్తంభించిన విషయం విదితమే.ముంపు గ్రామాలకు పడవల సహాయంతో నిత్యావసర సరుకులు

- తరువాయి 2లో..

# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ..

**- మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలలోనూ నిర్వహణ**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సేవలను 1వ తేదీ సోమవారం మండల,డివిజనల్,మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు.అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో సెప్టెంబరు1వతేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి యధావిధిగా పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతున్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది. ఇది ద్వారా ప్రజలు తమఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించు కోవచ్చు. అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: https://meekosam.ap.gov.in ఫిర్యాదు నమోదు,

- తరువాయి 2లో..

## వినాయక నిమజ్జనంలో
# నిబంధనలు పాటించాలి

**- జిల్లా ఎస్పీ ప్రతాప్ శివకిషోర్ వెల్లడి**





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** వినాయక చవితి వేడుకల అనంతరం, వినాయక విగ్రహాల నిమజ్జనం కార్యక్రమం కోసం ఏలూరులోని తూర్పు, పడమర లాకు లు, దెందులూరు సమీపములో వినాయక నిమజ్జనం కొరకు ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన ప్రాంతాలను జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ పరిశీలించారు. ఈ సందర్భంగా

- తరువాయి 2లో..

# అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం కార్యవర్గం ఎన్నిక





**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు యుటిఎఫ్ భవన్లో జరిగిన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా రెండవ మహాసభ ముగింపులో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈకమిటీలో అధ్యక్ష, కార్యదర్శులుగా పి.హైమావతి,ఏ.శ్యామలరాణి ఎన్నికయ్యారు. ఎం వరలక్ష్మి ఎన్ పద్మాంజలి ఉపాధ్యక్షురారాళ్లుగా ఎన్.నిర్మల ఎం.అరుణ మడకం.కుమారిలు సహాయ కార్యదర్శులుగా ఎన్నుకున్నారు మొత్తంగా 19 మంది జిల్లా కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది నూతన కమిటీ రాబోయే కాలంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు పై పలు తీర్మానాలు చేసింది బెల్ట్ షాపుల ద్వారా ఊరూర బార్లు ఏర్పాటు ద్వారా మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని తక్షణం బెల్ట్ షాపులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ధరలబారాలు తగ్గిపోతున్న ఆదాయాలతో ప్రజల అప్పుల పాలవుతున్నారని ఫలితంగా మైక్రో ఫైనాన్స్ సంస్థలని ఆశ్రయిస్తున్నారని పేర్కొన్నారు దీనితో వీరి ఆగడాలు పెచ్చు మీరు అన్నారు కొందరు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు తక్షణం వారి ఆగడాలని అరికట్టాలని ప్రభుత్వం రుణ సౌకర్యం కల్పించాలని రానున్న కాలంలో ఈ సమస్యలపై జిల్లాలో మహిళలను సమీకరించి ఉద్యమాలను నిర్వహించాలని మహాసభ తీర్మానించింది ఈసభలలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి రమాదేవి,శ్రీదేవి మాట్లాడుతూ వార్డులో,గ్రామాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు గుర్తించాలని వాటిపై ఐద్వా చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# ఇది దురదృష్టకర సంఘటన : జిల్లా కలెక్టర్



**నర్సాపురం,మేజర్న్యూస్:** గణేష్ నిమజ్జనం ఊరేగింపులో నలుగురు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదివారం రాత్రి నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. గణేష్ ఊరేగింపులో ఇలా జరగటం దురదృష్టకర సంఘటనని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు.

# రంపచోడవరం జిల్లా ఏర్పాటుకై ఉద్యమం





**– అఖిలపక్షం సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం**

**రంపచోడవరం,మేజర్న్యూస్ :** రాజమండ్రి వద్దు రంపచోడవరం ముద్దు అనే నినాదంతో ఆదివారం రంపచోడవరంలో భారీ ఎత్తున గిరిజన సంఘాలు, ప్రజా సంఘాలు ర్యాలీ, సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. పరిపాలనా సౌలభ్యం అనేది మానవ హక్కుగా పరిగణించి ప్రజలకు పరిపాలన చేరువ చేయాలని వక్తలు పేర్కొన్నారు. ముందుగా రంపచోడవరం స్టేట్ బ్యాంక్ వద్ద నుండి ప్రారంభమైన ర్యాలీ మెయిన్ రోడ్, ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్ మీదుగా సాగింది. ఈ సందర్భంగా రాజమండ్రి వద్దు రంపచోడవరం ముద్దు అనే నినాదంతో ర్యాలీలో గిరిజన నాయకులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు నినాదాలు చేశారు. స్టేట్ బ్యాంకు వద్ద జరిగిన సమావేశంలో రంపచోడవరం ఎంపీపీ బంధం శ్రీదేవి, కొండమొదలు సర్పంచ్ వేట్ల విజయ, రంపచోడవరం జిల్లా సాధన సమితి కన్వీనర్ బాలు అక్కిస సహా పలువురు గిరిజన నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు మానవ హక్కుల ప్రతినిధులు మాట్లాడుతూ రంపచోడవరం జిల్లా కేంద్రం ఆవశ్యకత గురించి మాట్లాడారు. రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక నూతన జిల్లా ఏర్పాటు చేయాలని రంపచోడవరం జిల్లా సాధన సమితి కన్వీనర్ బాలు అక్కిస ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. గతంలో ఐదేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం జిల్లాల పునర్విభజన చేసే సమయంలో రంపచోడవరం ప్రత్యేక జిల్లా ఏర్పాటు కొరకు ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన, గిరిజనేతర నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు ఉద్యమించారని బాలు అక్కిస పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఐదేళ్ల క్రితం రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా సాధన సమితి సమావేశమై నూతన జిల్లా రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందన్నారు.ఈ మీటింగ్లో తీసుకున్న తీర్మానం ప్రకారం రంపచోడవరం జిల్లా సాధన సమితి ఏర్పాటు చేయడం, కన్వీనర్ గా బాలు అక్కిసను ఎన్నుకోవడం జరిగింది. అలాగే ఈ కమిటీలో పల్లాల లచ్చిరెడ్డి, యాట్ల విజయ, సీతంశెట్టి సీతారామ రత్తిరెడ్డి, మద్దేటి అంజిరెడ్డి, సోడిశెట్టి వరకిరణ్, అడబాల బాపిరాజు, పి.ఆర్.పి. శ్రీను, మరికొందరు కమిటీ ప్రతినిధులుగా ఉన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రతి మండలంలో రంపచోడవరం నూతన జిల్లా సాధన కొరకు కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాగా గతంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అప్పటి జిల్లా కేంద్రమైన కాకినాడ వెళ్లి మండల కమిటీ ప్రతినిధులు కొంతమంది వెళ్ళి రంపచోడవరం జిల్లా ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని వినతిపత్రాన్ని ఇచ్చామన్నారు. అలాగే రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని ఏజెన్సీ మండలాల్లో ఒక రోజు స్వచ్ఛందంగా బంద్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసారు.

అయితే గత ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలు స్వీకరించకుండా ఏకపక్షంగా పాడేరు కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేసి, రంపచోడవరం ఏజెన్సీ మండలాలను పాడేరు జిల్లాలో విలీనం చేయడం జరిగిందన్నారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎలక్షన్ ముందు రంపచోడవరం చింతూరు ఏజెన్సీ మండలాల ప్రజల ఇబ్బందులు దృష్టిలోఉంచుకొని కచ్చితంగా రంపచోడవరం జిల్లా ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందేనని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మరలా కొత్త జిల్లాల పునర్విభజన చేస్తున్న సందర్భంగా ఈ ప్రాంతంలోని ప్రజలు, నాయకులు గట్టిగా డిమాండ్ చేస్తే రంపచోడవరం జిల్లా ఏర్పడే అవకాశం ఉందన్నారు. కొత్త జిల్లా ఏర్పాటుకు కావలసిన హంగులు అన్నీ రంపచోడవరంలో ఉన్నాయన్నారు.కాబట్టి రాజమండ్రి జిల్లాలో రంపచోడవరం ఏజెన్సీప్రాంతాన్ని కలపకుండా, తప్పనిసరిగా రంపచో డవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆదివాసీ సంఘాల నాయకులు పలువురు పాల్గొన్నారు.

## సొసైటీ నేతలు రైతులకు సేవ చేయాలి

మొదటిపేజి తరువాయి

కనకరాజు సూరి డిసిఎమ్ ఎస్ చైర్మన్ చాగంటి మురళి బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవిఉపాధ్యక్షులుఇంజెటి వెంకటేశ్వర్లు ఉండి నియోజకవర్గ జనసేన ఇంచార్జి జుత్తుగా నాగరాజు మాజీ డిసిసిబి చైర్మన్ ముత్యాల రత్నం నూతనంగాబాధ్యతలు స్వీకరించినకొత్తపల్లి నాగారాజును అభినందించారు. ఈప్రమాణ స్వీకా రోత్సవానికి విచ్చేసిన అతిరథమహారథులు అందరికి నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిఈవో నరసింహారాజు పశ్చిమ డెల్టా వాటర్ డిస్ట్రిబ్యూషన్ చైర్మన్ కునాధరాజు ,మురళి కృష్ణంరాజు . గొల్లలకోడేరు టిడిపి నాయకులు కమ్మిలి రాంబాబు మొగల్లు నీటి సంఘ అధ్యక్షులు కొత్తపల్లి వెంకట సత్య సూర్య నారాయణరాజు(బాబు) పాలకోడేరు సర్పంచ్ ఇంజేటి మరియమ్మ తహసీల్దార్ ఎన్ భారతి విజయలక్ష్మి ఎమ్పిడిఓ విరెడ్డియ్య పాలకోడేరు కార్యదర్శి బంగారు గోపి కూటమి నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిలకడగా గోదావరి

మొదటిపేజి తరువాయి

చేరవేస్తున్న అధికారులు వరద పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.నీట మునిగిన రహదారుల వద్ద ఎన్డిఆర్ఎఫ్ ,పోలీస్ సిబ్బంది పహారా కాస్తున్నారు. 2 వ ప్రమాద హెచ్చరిక 48 అడుగులు ప్రస్తుతం. 7 గంటలకు 47.90 నీటి మట్టం ఉంది అంగుళం మేర తగ్గడంతోండవ ప్రమాద హెచ్చరిక విరమణ.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ..

మొదటిపేజి తరువాయి

ఫిర్యాదులస్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే,1100 (డబుల్ వన్ డబుల్ జీరో) టోల్ఫ్రీ నంబర్కు కాల్ చేయవచ్చు. ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## వినాయక నిమజ్జనంలో నిబంధనలు పాటించాలి

మొదటిపేజి తరువాయి

జిల్లా ఎస్పీ ప్రజలకు కొన్ని కీలకమైన జాగ్రత్తలు, సూచనలు చేశారు. ప్రజలు వినాయక నిమజ్జనం సమయాలలో తప్పక పాటించాల్సిన జాగ్రత్తలు తెలిపారు. నిమజ్జనం చేసే ప్రాంతాల్లో ఈత రానివారు ఎట్టి పరిస్థితుల్లోనూ నీటిలోకి దిగకూడదు. ఎందుకంటే, మండపాల్లో నిమజ్జనం చేసే విగ్రహాలు పూర్తిగా మునిగిపోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఈత వచ్చిన వారు కూడా అధికారుల సూచనలను పాటించాలి.తల్లిదండ్రులు చిన్న పిల్లలను విగ్రహాల ఊరేగింపులు, నిమజ్జనం కార్యక్రమాలకు ఒంటరిగా పంప కూడదు. వారు పెద్దల పర్యవేక్షణలో ఉండేలా చూసుకోవాలి.డీజే లు,అశ్లీల నృత్యాలు వద్దు విగ్రహాల ఊరేగింపుల లో డీజే సంగీతం, అశ్లీల నృత్యాలకు అనుమతి లేదు. ఇలాంటి చర్యలు ఇతరులకు అసౌకర్యం కలిగిస్తాయి. దీనికి బదులు, సంప్రదాయ సంగీతాన్ని, భక్తి పాటలను మాత్రమే ఉపయోగించండి.నియమాలు పాటించండి నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన నిర్దేశిత ప్రాంతాలలో మాత్రమే విగ్రహాలను నిమజ్జనం చేయాలి. పోలీసుల సూచనలు, ఆంక్షలకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. శాంతియుతంగా,ఆనందంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పి కోరారు.జిల్లా ఎస్పీ తోపాటు ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు,2 టౌన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, మహిళా ఎస్ఐ నాగమణి ,ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## 7న చంద్రగ్రహణం సందర్భంగా శ్రీ మరిడమ్మ అమ్మవారి దర్శనం ఉండదు


**పెద్దాపురం రూరల్,మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఈ నెల 7వ తేదిన చంద్రగ్రహణం సందర్భంగా దేవస్థానం మహానివేదన మధ్యాహ్నం 12.30 గంటల అనంతరం దేవస్థాన ద్వారములు మూసివేయబడునని సంప్రోక్షణ అనంతరం శ్రీ మరిడమ్మ అమ్మవారి పున:దర్శనం 8వ తేది ఉదయం 8 గంటలకు అమ్మవారి దర్శనం యదావిధిగా ఉంటుందని దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి తెలిపారు. అలాగే 7వ తేది ఆదివారం చంద్రగ్రహణం సందర్భంగా ప్రతీ ఆదివారం నిర్వహించే అన్నదానం నిర్వహించబడదని కావున భక్తులు గమనించవలసినదిగా ఆమె కోరారు.

# డా సర్వేపల్లి జాతీయ ప్రతిభా పురస్కారం అందుకున్న డా. వెంకటస్వామి




**పాలకొల్లు,మేజర్ న్యూస్:** దక్షిణాది రాష్ట్రాలలో అత్యంత ప్రతిభావం తులైన,వివిధ రంగాలలో నిష్ణాతులైన వారికిచ్చే డా సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ప్రతిభా పురస్కారాన్ని శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల తెలుగు శాఖాధిపతి డా బూసి వెంకటస్వామి అందుకున్నారు. ఆదివారం గుంటూరు లోని లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో యస్పియల్టి వో (సదరన్ ప్రైవేటు లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్) ఆధ్వర్యంలో జరిగినఅభినందన సభలో వెంకటస్వామికి అవార్డు ప్రధానం చేయబడింది. సభాధ్యక్షులు మాజీ యం యల్ సీ కె.ఎస్. లక్ష్మణరావు, ముఖ్య అతిథి సత్తెనపల్లి మాజీ యంయల్ఏ,చలపతి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఛైర్మన్ యల మంచిలి ఆంజినేయులు, అప్పుస్మా డైరెక్టర్ కాటూరి వెంకటేశ్వర రావు,ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పాలకవర్గ సభ్యులు,ప్రముఖ విద్యావేత్త డా.వి.కన్నామాష్టార్‌చే ఈఅవార్డు అందుకున్నారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ప్రతిభా పురస్కారం అందుకున్న డా.బూసి వెంకటస్వామిని కళాశాల ప్రిన్సిపాల్ డా.తిరువీధుల రాజరాజేశ్వరి,వైస్ ప్రిన్సిపాల్ .టికృష్ణ, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ, విద్యార్థులు,తెలుగు సాహితీ, భాషాభిమానులు అభినందనలు తెలియజేసారు.

# సేవాభావం అన్నది ప్రతీ ఒక్కరిలో ఉండాలి



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** సేవాభావం అన్నది ప్రతీ ఒక్కరిలో ఉండాలని, అప్పుడే సమాజం కళకళ లాడుతుందని మానవతా జిల్లా శాఖ కన్వీనర్, విశ్రాంత అధ్యాపకులు కొత్త సత్యనారాయణ మూర్తి అన్నారు. ఆదివారం మార్టేరులోని మానవతా సంస్థ కార్యాలయంలో అధ్యక్షులు శిరం విశ్వనాథం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా రాజకీయ,ఆధ్యాత్మిక, సామాజిక సేవా రంగాలలో విశేష సేవలు అందిస్తున్న కవిటం నీటి సంఘ మాజీ అధ్యక్షులు మల్లిడి వెంకటరెడ్డి (సత్యవరం),నెగ్గిపూడి పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ అల్లం బాలసాయిరెడ్డిలను వారి సేవలకు గుర్తింపుగా సత్కరించారు.

పూర్వ మానవతా అధ్యక్షులు, జాతీయ క్రీడా కారులు కర్రి కృష్ణా రెడ్డి ఇటీవాల అందించిన శిక్షణతో ఎక్కువ మంది విద్యార్థులు క్రీడా ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందేలా కృషి చేసినందుకు పలువురు అభినందించారు. సమాజంలో అవసరం అయిన అందరికీ మంచి సేవలు అందిస్తున్న అంబులెన్సు డ్రైవర్ గుబ్బల శ్రీనివాస్ ను నెగ్గిపూడి మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ తరుపున ప్రతినిధులు డాక్టర్ సాక రాజు, డాక్టర్ నక్కా నరేష్ సత్కరించారు.ఈ కార్యక్రమం లో సంస్థ సెక్రటరీ బండి ప్రసాద్, ఎ. సత్యనారాయణ ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చిర్ల శ్రీనివాసరెడ్డి, రీజనల్ కమిటీ చైర్మన్ బాణాల శ్రీనివాస్, గ్రామ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ కర్రి వేణుబాబు, అల్లం భాస్కర రెడ్డి, చదువుల వెంకట నరేంద్ర శ్రీనివాసుల మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐకి కృతజ్ఞతలు తెలుపుతున్న ప్రజలు

### - రోడ్డుకి మరమ్మతులు చేయించిన ఎస్ఐ క్రాంతి కుమార్



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని తాటాకుల గూడెం వద్ద జాతీయ రహదారి వర్షాలకు గోతులు పడడంతో వాహన చోధకులు స్థానికులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన జీలుగుమిల్లి ఎస్ఐ వి.క్రాంతి కుమార్ మరమ్మతు పనులు చేపించారు. ఆర్టీవో చెక్ పోస్ట్ సమీపంలో జాతీయ రహదారిపై ఏర్పడ్డ పెద్ద పెద్ద గోతులను జెసిబి సహాయంతో ఆదివారం మరమ్మతులు చేయించారు.

జాతీయ రహదారి పైన గోతులు అత్యంత అధ్వానంగా ఉండడంతో ప్రయాణికులు వాహనాలు, వాహన చోధకులు పడుతున్న ఇబ్బందులను గమనించి తన సొంత ఖర్చులతో రహదారికి మరమ్మతులు చేయించారు. రహదారి సంబంధిత శాఖ అధికారులు తమకు ఎందుకులే అని మరమత్తు పనులు వదిలేసారని స్థానికులు ఆరోపించారు. ప్రజల రక్షణే తమ బాధ్యత అనుకున్న ఎస్ఐ క్రాంతి కుమార్ మరమ్మతులు చేపించడంతో వాహన చోధకులు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఎస్ఐ సారు తమరికి కృతజ్ఞతలు అంటున్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి



**కొయ్యలగూడెం రూరల్ ,మేజర్ న్యూస్ :** ఎంతో ఘన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీనీ గ్రామీణ ప్రాంతాలలో మరల పూర్వవైభవనికి కృషి చేస్తాం అని జిల్లా కార్యదర్శి పొన్న రామచంద్ర రావు పేర్కొన్నారు. కొయ్యలగూడెం పట్టణ అధ్యక్షుడు గుత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కాంగ్రెస్ పార్టీ ముఖ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన పొన్న రామచంద్రరావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మద్దుకూరి బుచ్చిరాజు, కునపోము రాజా రత్నం, పాల్గొని ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం గూర్చి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ భారతదేశాన్ని పరిపాలన సాగించినప్పుడు ఇప్పుడు ఉన్నటువంటి కుళ్ళి రాజకీయాలు లేవని అన్నారు.పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పుర్వ వైభవం వస్తుం దని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మో హన్రావు ఆదేశాల మేరకు మండల కేంద్రాలలో అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్నటువంటి అన్నివర్గాల ప్రజలను కలుపుకుని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని చెప్పారు. అనంతరం నూతనంగా కాంగ్రెస్ పార్టీలోకి వివిధ పార్టీలకు చెందిన ఉత్సాహవంతమైన యువకులను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాలి శ్రీను, తమిర్చి వెంకటేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంఈఓ టీవీ రామకృష్ణకు డాక్టరేట్




**పెంటపాడు, మేజర్ న్యూస్ :** హైదరాబాదులోని సురవరంప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ (శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం) డాక్టర్ నందమూరి తారకరామారావు కళామందిరం నందు శనివారం సాయంత్రం జరిగిన డాక్టరేట్ల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ పెంటపాడు మండల విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న తాళ్లూరి వెంకట రామకృష్ణ కృష్ణ కు గౌరవ డాక్టరేట్ అవార్డును అందజేశారు. తాళ్లూరి వెంకట రామకృష్ణ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుని గా,ఎల్‌యఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులుగా, గ్రేడ్2 ప్రధానో పాధ్యాయులుగా, మండల విద్యా శాఖాధికారిగా వివిధ హోదాలలో గత 40 సంవత్సరాలు గా విద్యారంగంలోనూ సోషల్ సర్వీసెస్ లోనూ చేస్తున్న సేవలను గుర్తించి ఆయనకు సోషల్ సర్వీసెస్ విభాగంలో గౌరవ డాక్టర్ అవార్డును ప్రధానం చేసిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ,ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ ,రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ వారు సంయుక్తంగా గౌరవ డాక్టరేట్ ను అందజేసి సత్కరించారు. ఇంతటి గౌరవం లభించడం ద్వారా మరింత బాధ్యతలు పెరిగాయని అవార్డు గ్రహీత టి వి రామకృష్ణ తెలియజేశారు.

# రాధాష్టమి అమ్మవారికి చీర సారె పంపిణీ



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** బుట్టాయిగూడెం గ్రామంలోని కొత్తపేటలో ఉన్న శ్రీ నందా గోకుల రాధాకృష్ణ దేవాలయంలో రాధాష్టమిని పురస్కరించుకొని ఆలయ ధర్మకర్త కూచిపూడి రామకృష్ణ నాగలక్ష్మి దంపతులతో ఆలయ అర్చకులు రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని చీర సారె, పసుపు కుంకుమ గాజులు సమర్పించారు.

## 125వ మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు




**తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్ :** తాడేపల్లిగూడెంలో ఈతకోట భీమశంకరరావు ఇంటి వద్ద 125వ మన్‌కీ బాత్‌ను బిజెపి నాయకులు వీక్షించారు. ఈ సందర్భంగా మోడీ చెప్పిన సందేశాన్ని తాతాజీ తెలియజేశారు. ప్రతినెలా చివరి ఆదివారం నాడు ఉదయం అర్ధగంట పాటు మోదీ మనసులో మాట తెలియజేస్తారని ఆ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినాలి ఆచరించాలని సూచించారు. దేశంలోని పలు రాష్ట్రాలలో ఎదుర్కొంటున్న సమస్యలను అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేయడం ద్వారా ప్రపంచ దేశాలు సహాయ సహకారాలు అందిస్తున్నాయని, తద్వారా దేశం గర్వించదగ్గ క్రీడాకారులు తయారవుతున్నారంటూ కొన్నిఉదాహరణలు తెలియజేశారు. స్వదేశీ వస్తువుల వినియోగించాలి, స్వచ్ఛభారత్ నిర్వహించాలి, ఆరోగ్య సూత్రాలు పాటించాలి ప్రపంచానికి కొత్త విషయాలను పరిచయం చేయాలని ఆదిశ గా యువతతో పాటు అందరూ ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దువ్వా శీను, కో కన్వీనర్ రామగాని సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి తమురుడ చిన్న, పెంటపాడు జనరల్ సెక్రెటరీ ఆరాధ్యుల అంజి పట్టణ కమిటీ సభ్యులు యార్నాల సూరిబాబు, రెడ్డి బుల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# విధుల యందు నిబద్ధతతో పనిచేసిన ఉద్యోగులకు గుర్తింపు



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లాల పునర్విభజనలో భాగంగా ఏర్పడిన పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కలెక్టర్ కార్యాలయంలో ల్యాండ్ సూపర్డెంట్‌గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన సి హెచ్ రవికుమార్ ను కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావే మందిరంలో శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డివీఆర్వో బి.శివన్నారాయణ రెడ్డి దృశ్యాలు వాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ 39 సంవత్సరములు పాటు ప్రభుత్వ సర్వీసులో సేవలందించడం గర్వకారణం అన్నారు. విధులు యందు అంకితభావంతో పనిచేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.. ఉద్యోగంలో చేరిన ప్రతివారికి పదవీ విరమణ సర్వసాధారణమని కీలకమైన రెవెన్యూ శాఖలో టైపిస్టుగా జాయిన్ అయ్యి ఆర్ ఐ,డిటి, తహసిల్దార్, పని చేసి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా ల్యాండ్ సూపర్డెంట్ గా పదవి విరమణ పొందిన సిహెచ్ రవికుమార్ ఆయురారోగ్యాలతో,కుటుంబ సభ్యులతో కలిసి సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం, ఆర్డీవోలు కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, దాసిరాజు, ఖతీబ్ కౌసర్ భానో జిల్లా సర్వే అధికారి కె.జాషువా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వర రావు,లీడ్ బ్యాంక్ మేనేజర్ నాగేంద్ర ప్రసాద్, జిల్లాలోని పలువురు తహసిల్దార్లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొని, రవికుమార్ దంపతులను దృశ్యాలువాలు పూలమాలతో సన్మానించారు.

# ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన వారికి 50 శాతం రిజర్వేషన్లు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** దేశంలో ఉన్నత విద్యా సంస్థల్లో ప్రభుత్వ సంస్థల్లో చదివిన వారికి 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాలు పెరుగుతాయని మాజీ ఎమ్మెల్యే డా బాబ్జీ చెప్పారు. ఎస్కెపి మున్సిపల్ హైస్కూల్లో వ్యాయమ ఉపాధ్యాయురాలు రంగిశెట్టి అంజలీ కుమారి పదవీ విరమణ సందర్భంగా లైన్స్ క్లబ్‌లో వీడ్కోలు సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పాఠశాలలు, హైస్కూల్ లు ఆధునీకరణ చేసిన ప్రవేశాలు ఆశించినంత లేకపోవడంవల్ల ఆయన ఉపాధ్యాయ సంఘాలకు సలహా ఇచ్చారు. అంజలీ పని చేసిన స్కూళ్ళలో మైదానం లేకపోయినా ఆమె దాతలు,సొంత నిధులు ఖర్చుచేసి క్రీడలు ఆడించారని పలువురు వక్తలు కొనియాడారు. ఆమె వలె అందరు కృషి చేస్తే రాష్ట్రానికి మరిన్ని జాతీయ, అంతర్జాతీయ మెడల్స్ వచ్చేవని పలువురు అభినందించారు. ఇంకా భర్త పెనుమాక రామ్మోహన్,యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి రామభద్రం, జిల్లా కార్యదర్శి లక్ష్మి నారాయణ,పట్టణ అధ్యక్షులు రాంజీ కుమార్, కార్యదర్శి త్రినాథ్,వై ప్రభాకర్ శాస్త్రి ఎంఇఓ గుమ్మళ్ళ వీరాస్వామి, హైస్కూల్ హెచ్ ఎం సాయిబాబా, పెచ్చెట్టి బాబు,జివి తదితరులు మాట్లాడారు.

# మెరుగైన సమాజం కోసం మానవత సంస్థ కృషి



**మండవల్లి/కైకలూరు, మేజర్ న్యూస్,** మెరుగైన సమాజం కోసం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కృషి చేస్తుందని కెరీర్ గైడెన్స్ చైర్మన్ సూధాబత్తుల విజయ్ కుమార్ అన్నారు. మండవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మానవతా మండల అధ్యక్షుడు గుడివాడ గణేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గణేష్ మాట్లాడుతూ మానవతా ద్వారా వేల మందికి ఆర్థిక సహాయంతో పాటు నెలవారి సరుకులు, మార్చురీ ఫ్రీజర్ బాక్సులు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.

మండవల్లి మండలం గన్నవరం గ్రామానికి చెందిన బొప్పన నాగమల్లేశ్వరరావు వాళ్లకు నిత్యవసర సరుకులు మానవతా స్వచ్చంద సంస్థ ద్వారా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘ అధ్యక్షులు బొల్లంపల్లి కృష్ణారావు,కూనపురెడ్డి వెంకట బాల కోటేశ్వరరావు,పరిసే కిన్నె బాబు, వరద శ్యామ్ గణేష్, గన్నవరం వార్డ్ మెంబర్ ముచ్చర్ల కృష్ణమూర్తి, గుడివాడ రాజా, గుడివాడ బెనర్జీ మానవతా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వసుధ ఫౌండేషన్ సేవలు వెలకట్ట లేనివి : జిల్లా కలెక్టర్





**పాలకోడేరు,మేజర్ న్యూస్ :** ఆదివారం పాలకోడేరు మండలం గరగపర్రు గ్రామంలో వసుధ వాత్సల్య కేంద్రం వద్ద వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ నాగరాణి సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన 21 సేవా సంస్థలకు రూ.28 లక్షలను చెక్కుల రూపంలో అందించారు. అంతేకాకుండా 11 మంది రోగులకు రూ.2.50 లక్షల నగదు అందించారు. చదువులో ప్రతిభ కనబరిచిన 30 మంది పేదవిద్యార్థులకు రూ.2.10 లక్షల రూపాయలను ఉపకార వేతనంగా అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఇలాంటి సేవలు పొందుతున్న విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఉన్నత చదువులు చదువుకునే వారికి ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. చైర్మన్ మంతెన వెంకట రామరాజు మాట్లాడుతూ కష్టపడి చదువుకునే వారికి మా ఫౌండేషన్ ద్వారా సహకారం అందించడానికి ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి సందర్భంగా అన్నదానం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక 3వ డివిజన్‌లో వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి).ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, ఏలూరు నగర సొసైటీ బ్యాంక్ చైర్మన్ అమరావతి అశోక్, డివిజన్ ఇంచార్జ్ చాలా బాలాజీ, కో ఇంచార్జ్ సిరి శెట్టి నారాయణ ప్రసాద్ డివిజన్ నాయకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వినాయక చతుర్థి గ్రామాలలో అన్న సమారాధన





**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** వినాయక చతుర్దశిని పురస్కరించుకొని మండలంలో గణేష్ మండపాలు ఏర్పాటు చేసిన యూత్ సభ్యులు ఆదివారం గ్రామాలలో భారీ అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని రాచన్నగూడెం సెంటర్లో, పి అంకం పాలెం గ్రామంలో, జీలుగుమిల్లిలోని రామన్నపాలెం కాలనీలో, సి ఆర్ ఆర్ కాలనీలో, జగదాంబ సెంటర్లో, బ్యాంక్ ఆఫ్ బరోడా సెంటర్లో సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో, దాసు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, చిర్రివారిగూడెం, చీమలవారి గూడెం, రమణక్కపేట, దాట్లవారిగూడెం, వంకవారి గూడెం గిరిజన గ్రామాలలో యూత్ సభ్యులు గ్రామస్తులు దాతల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా మండపాల వద్ద యూత్ కమిటీ సభ్యులు గణేష్ మహారాజ్‌కి ప్రత్యేక పూజలు నిర్వహించి సోమవారం డీజే సౌండ్ సిస్టంతో మంగళ వాయిద్యాలు నడుమ స్వామి వారి ఊరేగింపులు నిర్వహించి నిమజ్జనం చేయనున్నట్లు తెలిపారు. వినాయకుని కృపా కటాక్షాలు అందరికీ ఉండాలని గ్రామంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో ధన ధాన్యాలతో సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని కోరుకున్నారు.ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ వారు,మహిళలు,చిన్నారులు భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం - పెద్ద ఎత్తున అన్న సమారాధన



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక బుధవారపు సెంటర్ నందు ఐదో రోజు గణ నాధునికి పూజలు చేసి అనంతరం నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు, పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం జరిగింది, విగ్రహ దాత గుర్రం శ్రీనివాస రావు దంపతులు కుమార్తెలు, రంకిరెడ్డి బ్రదర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, అలాగే మహిళలు,కమిటీ సభ్యులు నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రజలందరికీ నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలి



**వేలేరుపాడు, మేజర్ న్యూస్ :** గోదావరి వరదలకు పంటలు నీటమునిగిపోయాయని, కూలీలకు పనులు దొరక్క ఇళ్లకే పరిమితమై పూట గడవని పరిస్థితి నెలకొనడంతో మండల ప్రజలందరికీ నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని సిపిఐ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కే గౌస్ డిమాండ్ చేశారు.ఆదివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ వరుసగా వస్తున్న గోదావరి వరదలకు ముంపు ప్రాంతాల ప్రజలతో పాటు మండలంపై ఆధారపడి జీవిస్తున్న ప్రజానికాన్ని ఆదుకోవాలని పేర్కొన్నారు. దెబ్బతిన్న పత్తి, వరి పంటల వలన రైతులు తీవ్రంగా నష్టపోయా రన్నారు.ఈ సమావేశంలో ఎంపీటీసీ కె రత్తమ్మ,సర్పంచ్‌లు ఎస్ విజయ,కె సత్తిబాబు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు ఇంటిలిజెన్సీ హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు మృతి







**– నివాళులర్పించిన జిల్లా ఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్,ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**

**జంగారెడ్డిగూడెం,మేజర్‌స్యూస్ :** ఇంటిలిజెన్సీ హెడ్ కానిస్టేబుల్ బుడుపుల సుబ్బారావు ప్రమాదవశాత్తు ఎర్ర కాలువలో పడి మృతి చెందాడు. ఆదివారం ఉదయం టీ.నరసాపురం మండలం మధ్యాహ్నపు వారిగూడెం సమీపంలోని ఎర్రకాలువలో ఆయన మృత దేహం,ఆయన ఉపయోగించే ఎపి 37ఎక్యూ 7898 నెంబర్ గల మోటరు సైకిల్ లభ్యమైంది.ఇతనికి భార్య,కుమారుడు,కుమార్తె ఉన్నారు. రెండేళ్ల క్రితం కుమార్తెకు వివాహం చేశారు. జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ పరిధి కామవరపుకోట,టీ నర్సాపురం మండలాల్లో, విధులు నిర్వహిస్తున్న ఆయన శుక్రవారం రాత్రి నుండి కనిపించడం లేదంటూ శనివారం తడికలపూడి పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యుల ఫిర్యాదు చేశారు. డ్రోన్ సహాయంతో తాడువాయిప్రాంతంలో పోలీసులు గాలించారు. చివరిసారిగా అటవీ ప్రాంతంలో ఫోన్ సిగ్నల్ వచ్చినట్టు పోలీసులు గుర్తించారు. సుబ్బారావు మృత దేహనికి బుట్టాయిగూడెంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నివాళులర్పించారు.అనంతరం జిల్లా ఎస్‌పి కె.ప్రతాప్ శివ కిషోర్ ఎస్‌బికానిస్టేబుల్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.కాగా 1993 బ్యాచ్‌కు చెందిన హెచ్‌సి 1808 బి సుబ్బారావు,డిఎస్ బి ఏలూరు జిల్లాలో పని చేస్తున్నారు .ఈయన రెండు రోజుల క్రితం 29వ తేది రాత్రి ఉద్యోగ నిర్వహణలో భాగముగా వినాయక విగ్రహాల పరిశీలనార్థం తన ద్విచక్ర వాహనంపై వెళుతున్న సమయంలో మధ్యాహ్నపువారి గూడెం ,అప్పలరాజు గూడెం గ్రామాల మధ్యలో ఉన్న కాజ్‌వే పై సుబ్బారావు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ప్రమాదవశాత్తు నీటిలో కొట్టుకొనిపోయి చనిపోయారు. బుట్టాయగూడెంలో ఆదివారం జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు భౌతిక కాయానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అకాల మరణానికి గురైన సుబ్బారావు కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని, హెడ్ కానిస్టేబుల్ మరణం జిల్లా పోలీసు యంత్రాంగానికి తీరని లోటని ఎస్‌బిలో పనిచేస్తూ ఎంతో ఉన్నతంగా ఉద్యోగ నిర్వహణ చేశారని ఆయన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వారి కుటుంబానికి సుబ్బారావు లేని లోటు తీర్చలేనిది అయినా జిల్లా పోలీస్ యంత్రాంగం మొత్తం వారి కుటుంబం వెనకే ఉన్నదని వారికి ఏ క్షణం సహాయం కావాలన్నా జిల్లా ఎస్పీని సంప్రదించ వచ్చునని హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీతో పాటు పోలవరం డి.ఎస్.పి వెంకటేశ్వరరావు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు,జీలుగుమిల్లి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, బుట్టాయిగూడెం ఎస్సై దుర్గ మహేశ్వరరావు,ఏలూరు జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్ నాగేశ్వరరావు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలలో పాల్గొన్న ఎస్‌ఎంఆర్ పెదబాబు

**ఏలూరు,మేజర్ స్యూస్ :** స్థానిక సత్రంపాడు అంబికదేవి ఆలయం సమీపంలో మోక్ష కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న గణేష్ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్‌ఎంఆర్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత మోక్ష కమిటీ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబుకు స్వాగతం పలికి వినాయక మండపానికి తీసుకువెళ్లి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఎస్‌ఎంఆర్ పెదబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సబ్బన శ్రీనివాసరావు,పాము శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.





# గణపవరం మండలాన్ని ప.గో.జిల్లాలోనే ఉంచాలి

**భీమవరం,మేజర్ స్యూస్ :** గణపవరం మండలాన్ని పశ్చిమగోదావరి జిల్లాలోనే ఉంచాలని కోరుతూ ఆదివారం ఎపి శాసనసభ ఉపసభాపతి రఘు రామ కృష్ణంరాజుకి విజ్ఞప్తి చేశారు. గణపవరం మండల అఖిలపక్షం నాయకులతో కలిసిఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు వినతిపత్రం అందజేశారు.

# పట్టణ అధ్యక్ష పదవిపై గందరగోళం – అయోమయంలో టిడిపి శ్రేణులు



కొయ్యలగూడెం రూరల్ ,మేజర్ న్యూస్ : కొయ్యలగూడెం పట్టణంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవిపై గందరగోళం నెలకొందని తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు ఏకబిప్రాయంగా ఎన్నుకున్న వారికే ప్రాధాన్యత ఇవ్వాలని స్థానిక నాయకులు కొందరు నాయకులు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఇటీవల కొన్ని రోజులుగా సామాజిక మాధ్యమాలలో ఒక వ్యక్తి, అతనితోపాటు మిగిలిన కొంతమందికి సభ్యులుగా ఏర్పడి పట్టణ అధ్యక్ష పదవికి అతడిని ఎన్నుకోవడం జరిగిందని ప్రచారం చేస్తుండడంతో ప్రజలలో పార్టీ అభాసు పాలు అవుతుందని సీనియర్ నాయకులు కలిసి వీరాంజనేయులకు వివరించారు. అదేవిధంగా పట్టణంలో ఎన్నికలు నిర్వహించి, మెజారిటీ వచ్చిన వ్యక్తిని పట్టణ అధ్యక్షుడిగా నియమించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం అధికారంలో లేనప్పుడు ప్రతి పక్షం అధికారంలో ఉన్నప్పుడు కొయ్యగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా రామకృష్ణారావు పదవి బాధ్యతలు చేపట్టే పార్టీ జెండాను భుజాన వేసుకుని అన్ని వర్గాల వారిని కలుపుకుంటూ కుల మతాలకు అతీతంగా, పనిచేసిన వారికి గుర్తింపు నివ్వాలని తెలిపారు. పోలవరం నియోజకవర్గం కూటమి అభ్యర్థినీ గెలిపించడానికి తన దైన శైలిలో ముఖ్య పాత్ర పోషించారు. కొంతమంది టిడిపి నాయకులు ఇటీవల రామకృష్ణారావుకు వ్యతిరేకంగా ఉంటూ ఒక వర్గం తయారు చేసుకుంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ గందరగోళం వాతావరణం కల్పిస్తున్నారని అన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు మంగళగిరి రాష్ట్ర కార్యాలయం నుంచి అధికారికంగా ఆదేశాలు జారి చేస్తేనే పదవి చేపడతారని తెలియజేశారు. కొయ్యలగూడెం పట్టణంలో వర్గ విభేదాలతో అభివృద్ధి కుంటుపడుతుందని,అధిష్టానం ఆవ్యక్తులపై క్రమశిక్షణాచార్యులు తీసుకుంటుందో లేదో వేచి చూడాలి.

# వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**– అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్రమంత్రి వర్మ**





**భీమవరం,మేజర్ స్యూస్ :** వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆకాంక్షించారు.భీమవరం పట్టణం నరసయ్య అగ్రహారంలోని అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ వరసిద్ధి వినాయక 27వ వార్షిక మహోత్సవాల సందర్భంగా ఆదివారం నిర్వహించిన అఖండ అన్న సమారాధనను కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైందవ ధర్మంలో వినాయకుని పూజ చేసిన తర్వాతే ఏ పూజ అయినా చేస్తామని , విద్యార్థులు కూడా వినాయక చవితికి పుస్తకాల పూజ నిర్వహిస్తారని అన్నారు. గత 27 సంవత్సరాలుగా వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి అన్న సమారాధన నిర్వహిస్తున్న అల్లూరి సీతారామరాజు యువజన సంఘం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కలిదిండి వినోద్ వర్మ, నరసాపురం పార్లమెంటు కన్వీనర్ పేరిచర్ల సుభాష్, అల్లూరి సాయిదుర్గరాజు, తోపాటు అల్లూరి సీతారామరాజు యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఆరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భార్యాభినందన దినోత్సవం



తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్ : ఆగస్టు 30వ తేదిన తాడేపల్లిగూడెం ఆరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వవిజ్ఞాన విద్యా ఆద్యాత్మిక పీఠము నందు యోగ సభ్యులు ఆధ్వర్యంలో భార్యా భినందన దినోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో సుమారు 20 జంటలు (యోగ దంపతులు పాల్గొన్నారు) శ్రీ వేదాద్రి మహర్షి ప్రవచించిన ఈ సాంప్రదాయం ని ప్రతీ సంవత్సరం వారి శిష్యులు కొనసాగించడం అనేది జరుగుతుంది. మన తాడేపల్లిగూడెం పట్టణం నుండి ఆరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో చాలా మంది తమిళనాడులో ఉన్న అలియార్ మహర్షి వారి ఆశ్రమంలో ధ్యానం నేర్చుకోని ఉన్నారు.భర్తలు భార్యలను అనేక విధములుగా అభినందనలు తెలిపారు. దంపతులు అందరూ చాలా సంతోషంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం యోగ హెచ్‌ఓడి రాధిక, కాకినాడ జేఎన్‌టియుకి చెందిన డా. సుధాదేవి కూడా అతిధిలుగా పాల్గొన్నారు,యోగ గురువు కరిబండి రామకృష్ణ దంపతుల చేతి దండలు మార్పించి సీట్స్ తినిపించారు. ఈ కార్యక్రమంలో ఆరా ఫౌండేషన్ సభ్యులు అపర్ణ ప్రసాద్ ముత్యాల కృష్ణ,సూరిబాబు,రామరాజు, సుభద్ర, గుప్తా, సుజాత పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తులు చే ఒకరి హత్య

**– కారులో వచ్చి భోజనం చేస్తున్న వ్యక్తిని బయటకు పిలిచి కత్తులతో దాడి**



**ఏలూరు రూరల్ ,మేజర్ స్యూస్ :** గుర్తుతెలియని వ్యక్తులు ఒక వ్యక్తిని కత్తులతో హతమార్చిన ఘటన ఏలూరు రూరల్ పరిధిలో ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. వైయస్సార్ కాలనీకి చెందిన పునూరు రాజేష్ (42) ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో భోజనం చేస్తూ ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు కార్లో వచ్చి అతని బయటకు పిలిచి అతనిపై కత్తులతో దాడి చేశారు.

అతన్ని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతనుమృతి చెందినట్లు వైద్యులు దృవీకరిం చారు. ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్న పోలీసులు.

# విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి - సంక్షేమానికి కృషి






**– విశ్వబ్రాహ్మణ అభివృద్ధి సంక్షేమ కార్పోరేషన్ చైర్మన్ పార్వతమ్మ**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తానని రాష్ట్రస్థాయిలో సమస్యలను అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తాని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ అభివృద్ధి సంక్షేమ కార్పోరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం ద్వితీయ వార్షికోత్సవం వైశ్వకర్మణ విజ్ఞాన వేదిక శివశ్రీ నిలయం నందు ఆదివారం ఘనంగా జరిగింది,తొలుత ధర్మపీఠం ముఖ్యసలహాదారు జవ్వాది కూర్మాచార్యులు విశ్వకర్మ పతాకావిష్కరణ చేశారు. ధర్మపీఠం సంచాలకులు ఓలేటి ఉమా సరస్వతి జ్యోతిప్రజ్వలన అనంతరం ధర్మపీఠం సభాపతి ఆచార్య చంద్రపాటి అధ్యక్షతన వార్షికోత్సవ సభ జరిగింది. సభలో వైశ్వకర్మణ ఆదర్శ దంపతులుగా చింతలపూడి మండలం యర్రగుంటపల్లికిచెందిన పుల్లూరి సోమశేఖర్ ఆచార్యులు కుసుమ కుమారి దంపతులకు విశ్వకర్మే విశ్వం సంస్థ ఫౌండర్ శ్రీనివాసరావు భాను దం పతులు ధర్మపీఠం కమిటీ ఘనంగా సన్మానించారు. అనంతరం విశిష్ఠ అతిథి విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ కూటమిప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తోందన్నారు. విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ లను నియమించాల్సి ఉందని అన్నారు. సభాపతి ఆచార్య చంద్రపాటి మాట్లాడుతూ విశ్వకర్మ యజ్ఞము మొట్టమొదట ఇంద్రుడు విశ్వకర్మ పరమాత్మ అనుగ్రహం కోసం చేశారని సర్వజనులు విశ్వకర్మ పరమాత్మ యజ్ఞము, హోమము ప్రతిఇంట చెయ్యడం వల్ల ఆయు ఆరోగ్య ఐశ్వర్య ములు పొందవచ్చని తెలిపారు. ఉపసభాపతి తుమ్మోజు రామలక్ష్మణా చార్యులు రచించిన సృష్టికర్త శతకము పద్యకావ్యము సభలో ఆవిష్కరి ంచారు. ధర్మపీఠం ప్రధాన సంచాలకులు అప్పలభక్తుల శివకేశవరావు (శివశ్రీ) మాట్లాడుతూ ఏసామాజికవర్గానికి లేని విధంగా విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గం 5వృత్తులు వంశపారంపర్యంగా నిర్వహిస్తున్నారు ప్రస్తుతం మూడు వృత్తులు కనుమరుగై స్వర్ణ కార, కార్పెంటరి వృత్తులు సయితం కష్ట నష్టాలతో కొనసాగుతున్నాయని తెలిపారు. ధర్మపీఠం చేపట్టిన కార్యక్రమాలనివేదికను కోశాధిపతి పెంట శివప్రసాద్ వివారించారు ఈకార్యక్రమంలోఉపసభాపతులు.దాసరోజు శ్రీనివాస్, కవులూరి కృష్ణ మాచార్యులు.

శ్రీనివాసనలయం చారిటీస్ చైర్మెన్ కటకం శ్రీనివాసాచారి విశ్వబ్రాహ్మణ సంఘ. నాయకులు చిట్రోజు తాతాజి. కృష్ణాజిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కొత్తపల్లి సత్యన్నారాయణ, రాష్ట్ర మహిళా సంఘం కార్యదర్శి లక్కోజు సుజాత, స్థానిక వీరబ్రహ్మే ంద్రస్వామి ఆలయ కమిటీ కార్యదర్శి ముశినాడ శేఖర్ విశ్వబ్రాహ్మణ ఉద్యోగ వ్యాపారస్తుల సంక్షేమ సంఘం.గౌరవ అధ్యక్షులు సున్నం బ్రహ్మం, ప్రధానకార్యదర్శి లంకలపల్లిజగదీష్. తదితరులు పాల్గొన్నారు.

# సంచార జాతుల సమస్యలు పరిష్కరించాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** సంచార జాతుల విముక్తి దినోత్సవ కార్యక్రమంలో ఘంటసాల వెంకటలక్ష్మి ని కలిసి వడ్డీ కార్పొరేషన్ ఛైర్పర్సన్ గా పదివి బాధ్యతలు స్వీకరించినందుకు శుభాకాంక్షలు తెలిపిన సంచార జాతులు,వారి సమస్యలు గురించి వివరిస్తూ వారు చాలా దుర్భరమైన పరిస్థితిలో ఉన్నాము అని వారి పిల్లలకి మంచి విద్య కావాలని అలానే వారికి మెరుగైన వసతి సదుపాయాలు కల్పించాలని కోరారు. సంచార జాతులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. వారి పరిస్థితి తెలుసు కునేందుకు వెంకటలక్ష్మి వారి నివసిస్తున్న కాలనికి రావాలని మా సమస్యలు పరిష్కరించాలని కోరుకున్నారు. దానికి సానుకూలంగా స్పందిస్తూ వారి సమస్యలని స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తా అని వెంకటలక్ష్మి భరోసా ఇచ్చారు.

# డెల్టా సిస్టం పటిష్టం, చెత్త నిర్వహణకు అనువైన మార్గాలపై దృష్టి

**– డిప్యూటీ స్పికర్ రఘురామ ,జిల్లా కలెక్టర్ నాగరాణి**



**భీమవరం,మేజర్ న్యూస్ :** ఆదివారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో జిల్లాలో డెల్టా సిస్టం పటిష్టం, చెత్త నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై చెన్నై ఐఐటి ప్రముఖ సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ మరియు పోలవరం ప్రాజెక్ట్ మాజీ సలహాదారు డాక్టర్ వి.ఆర్ రాజు చర్చించారు.

ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా డెల్టా ప్రాంతంలో ప్రధాన కాలువలు,సాగునీటి డ్రైయిన్‌లు కలుషిత వ్యర్థాలతో నిండిపోవడం,ఆక్రమణలకు గురికావడం,తదిత కారణాలతో కలుషితంగా మారడంతో పాటు సాగు,తాగునీటి ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని,జిల్లాలోని ప్రధాన డ్రైన్లు కుంచించుకుపోవడంతో కొద్దిపాటి వర్షానికే కొన్ని ప్రాంతాలు, పొలాలలో నీరు చేరడం రైతులు పంటను నష్టపోవడం జరుగుతుందన్న చర్చకు వచ్చినప్పుడు రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి సూచనలతో తమరి సలహాలు కొరకు సంప్రదించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి ఆర్ రాజు కు తెలిపారు. ఈ సందర్భంలో డాక్టర్ వి ఆర్ రాజు మాట్లాడుతూ జిల్లాలోని డెల్టా సిస్టం పునర్ వ్యవస్థీకరణ,డంపింగ్ నిర్వహణ తదితర అంశాలపై తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ప్రధానంగా యనమదుర్రు డ్రైయిన్ పై చర్చకు వచ్చినప్పుడు సుమారు 15 సంవత్సరాల క్రితం యనమదుర్రు డ్రైయిన్‌లో లాంచీలు ద్వారా రవాణా జరిగేదని, సాగునీటి వినియోగం కూడా జరిగేదని డాక్టర్ వి ఆర్ రాజు గుర్తు చేశారు. పశ్చిమగోదావరి జిల్లాలో డెల్టా సిస్టం ఆధునీకరణ,యనమదుర్రు డ్రెయిన్ పక్షాళన,చెత్త నిర్వహణపై సమీక్షించిన అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు రాష్ట్ర శాసనసభ ఉపసభావతి కనుమూరి రఘు రామకృష్ణం రాజు ఈ సందర్భంగా తెలిపారు.

## శ్రీ శ్రీ వరసిద్ధి వినాయకుని దర్శించుకున్న జిల్లా ఎస్పీ



**కొయ్యలగూడెం రూరల్ ,మేజర్ న్యూస్ :** కొయ్యలగూడెం పట్టణంలో ప్రసిద్ధి పేరుగాంచిన శ్రీ శ్రీ వరసిద్ధి వినాయకుడిని జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ దర్శించుకున్నారు. గణపతి సేవా సంఘం అధ్యక్షుడు మట్ట సూరిచంద్రం కమిటీ సభ్యులు ఎస్పీకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గణపతి యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి ఆలయాన్ని నిర్మాణాన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులకు ఉత్సవ ఏర్పాట్లపై సూచనలు ,సలహాలు, ఇవ్వడం జరిగింది. అనంతరం కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మాటూరి సుధీర్,సంకు కొండలరావు, వార్డు మెంబర్ మదన్, పలువురు పాల్గొన్నారు.

## గణపతి మండపం బహుకరణ



**వేలేరుపాడు,మేజర్ న్యూస్ :** భూదేవిపేట గ్రామంలో నిర్వహించే గణపతి నవరాత్రులుకు ఇనప కడ్డీలతో కూడిన శాశ్వత మండపాన్ని డీవికే విద్యాసంస్థల చైర్మన్ దాసరి వెంకటకృష్ణ,సతీమణి యశోధరదేవి ఆదివారం ఆలయ కమిటీకి అందజేశారు.శివకాశి పురం గ్రామానికి చెందిన వెంకటకృష్ణ దంపతులు భూదేవిపేటలో పూజారి నందీశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మండపాన్ని బహుకరించారు. ప్రతి ఏడాది మండపం ఏర్పాటుకు కట్టెలు ఇతర వస్తువులతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆ సమస్యను తొలగిస్తూ శాశ్వత మండపాన్ని అందించడంపై సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఆలయ కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేశారు.

## అంకన్నగూడెంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



**పెదవేగి, మేజర్ న్యూస్ :** త్రైతసిద్ధాంత ప్రబోధ సేవాన మితి ఇందరా జ్ఞాన వేదిక నూజివీడు కమిటీ" ఆధ్వర్యంలో ఆదివారం పెద వేగి మండలం లోని అంకన్న గూడెం గ్రామం లో త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ఇందూ ధర్మ ప్రచారము నిర్వహించారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంత ప్రబోధ సిద్ధాంత సమితి ఇందు జ్ఞాన వేదిక నూజివీడు కమిటీ అధ్యక్షులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడి కి మాత్రమే ఊరేగింపు చేయాలి అని దేవుడే అవతరించి ఒక మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటాము అని అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు, ఆయనను మాత్రమే అందరూ దైవంగా గుర్తించాలి అని ఊరి లోని వారందరికీ 3ఎరుక పరచుటకు ఈ ఊరు ఎరిగింపు (ఊరేగింపు) కార్యక్రమం చేయడం జరుగుతుంది అని, పూర్వం శ్రీ కృష్ణాష్టమి 11 రోజుల పాటు చేసేవారు చివరిగా చవితి రోజున ఊరేగింపు చేసి ముగించేవారు.

అని ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు. శ్రీ కృష్ణ పరమాత్మ ఊరేగింపు చేసిన గ్రామంలో ప్రకృతి వైపరీత్యాలు, రోగ బాధలు ప్రజలకు ఉండవు అని పూర్వం పెద్దలనెడివారు అని వివరించారు.కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నూజివీడు కమిటీ అధ్యక్షులు, అరుణ్ కుమార్ సభ్యులు కోటేశ్వరరావు, వంశీ, రామాంజనేయులు, శేఖర రావు, నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నిమ్మల ఆదేశాలతో ఉచిత పశు దాన పంపిణీ





**యలమంచిలి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆదేశాల మేరకు వరద ముంపునకు గురైన కనకాలంక,పెదలంక గ్రామాలకు కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆదివారం ఉచితంగా పశుదాన పంపిణీ చేశారు ఈ సందర్భంగా పెదలంక గ్రామ సర్పంచ్ తాళ్ల నాగరాజు అధ్యక్షతన జరిగిన సభలో టిడిపి మండల అధ్యక్షులు మామిడి శెట్టి పెద్దిరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా భావించి పనిచేస్తుందన్నారు. మండలంలోని కనకాయలంక, పెదలంక గ్రామాల రైతులు వరదల నేపథ్యంలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీన్ని గమనించిన మంత్రి నిమ్మల పెదలంకలో 480 మంది రైతులకు గాను 12 టన్నులు, కనకాయలంకలో 320 మంది రైతులకు ఎనిమిది టన్నులు, మొత్తం 20 టన్నులు పశుదాన ఉచితంగా పంపిణీచేసి రైతుల పట్ల ఆయనకున్న అభిమానాన్ని చాటు కున్నారన్నారు.

ఈ రెండు గ్రామాల్లో ఒక్కొక్క రైతుకి మూడు బస్తాల చొప్పున పశుదాన ఉచితంగాపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఆరిమిల్లి రామ శ్రీనివాస్, చిట్టూరి సీతా రామాంజనేయులు,కదలి గోపాలరావు,యలమంచిలి సొసైటీ అధ్యక్షులు బొప్పన హరికిషోర్ కనకాయలంక గ్రామ సర్పంచ్ మద్దా శ్రీనివాసరావు. ముస్కూడి శ్యాంబాబు, జనసేన నాయకుడు గణేసుల మహేష్, నిమ్మల శ్రీనివాస్, కొడవటి శ్రీనివాస్, కడలి నాగరాజు మండల వెంకటేశ్వరరావు, కుందేటి గంగరాజు పులి శ్రీరామ్ మూర్తి మండలపశువైద్యాధికారి పి. చంద్రశేఖర్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 4న విజయరాయిలో కోకో రైతుల రాష్ట్ర సదస్సు

**– రాష్ట్ర కోకో బోర్డు ఏర్పాటు చేయాలి**



**పెదవేగి,మేజర్న్యూస్ :** సెప్టెంబర్ 4న మధ్యాహ్నం 2 గంటలకు పెదవేగి మండలం విజయరాయిలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్.పి.ఓ) ఏర్పాటుపై కోకో రైతుల రాష్ట్ర అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ చెప్పారు.ఆదివారం విజయరాయి, గాంధీనగర్ లో ఆంధ్రప్రదేశ్ కోకో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ అధ్యక్షతన కోకో రైతుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర సదస్సు ఏర్పాట్లపై చర్చించారు. కోకో రైతుల సమస్యలపై పలు తీర్మానాలు ఆమోదించారు.ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ సెప్టెంబర్ 4న మధ్యాహ్నం 2 గంటలకు పెదవేగి మండలం విజయరాయి, గాంధీ నగర్ లోని శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న కోకో రైతుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సుకు రిటైర్డ్ ఐపిఎస్ ఏబీ వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు వై.కేశవరావు, నాబార్డ్, ఉద్యాన శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు హాజరుకానున్నారని వివరించారు. కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర ఇవ్వకుండా కంపెనీలు రైతులను మోసం చేస్తున్నాయని విమర్శించారు.ఈ సమావేశంలో ప్రాంతీయ కొబ్బరి రైతుల సంఘం ఉపాధ్యక్షులు మున్నంగి సుబ్బారెడ్డి, ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గుదిబండి వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు పాలడుగుల నరసింహారావు, కోనేరు సతీష్ బాబు, నాయకులు మోరంపూడి సుబ్రహ్మణ్యం,ఆలపాటి శ్రీనివాసరావు, గుంటూరి వెంకటరాజు, తేజ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకల్లో అఖండ అన్నసమారాధన





**– ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరులో పలు డివిజన్ లో వినాయక చవితి వేడుకలను భక్తి శ్రద్ధలతో ఆయా కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం 13 వ డివిజన్ వైఎస్సార్ కాలనీ లో, మరడాని రంగారావు కాలనీలో, 3 వ డివిజన్ నవాబు పేట,5వ డివిజన్ నాగేంద్ర కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సందర్భంగా గత 15 సంవత్సరాలుగా పెద్ద ఎత్తున వినాయక ఉత్సవాలను నిర్వహిస్తూ వేలాది మందితో అఖండ అన్న సమారాధన నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో 13 వ డివిజన్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు దుర్గా బీబీ, పి.నాగేశ్వర రావు,కొనకళ్ళ నాగరాజు,కొనకళ్ళ శంకర్,టి. లక్ష్మణ్ సింగ్, 3 వ డివిజన్ నవాబు పేట వినాయక కమిటీ సభ్యులు, 4వ డివిజన్ నాగేంద్ర కాలనీ శ్రీ లక్ష్మీ గణపతి వినాయక కమిటీ సభ్యులు, పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంఘ సేవకులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలి : ఎమ్మెల్యే కామినేని





**కైకలూరు, మేజర్ న్యూస్,** గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత శోభాయ మానంగా నిర్వహిస్తున్నారు. ఆది వినాయక స్వామివారి నవరాత్రుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుచున్నాయి. రాష్ట్ర గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ స్వగ్రామం వరహాపట్నం గ్రామములో యాదవుల రామాలయం వద్ద ,జమ్మి చెట్టు సెంటర్ నందు వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు సందర్శించి వినాయక స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ కమిటీ సభ్యులు తమ ఆహ్వానం మన్నించి వచ్చినందుకు ఎమ్మెల్యే కామినేనికి శాలువా కప్పి సత్కారించి తీర్ధ ప్రసాదములు అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సింగపూర్ తెలుగు సమాజం స్వర్ణోత్సవ వేడుకలు

**– మాజీ అధ్యక్షుడి హెూదాలో ఎమ్మెల్యే రాధాకృష్ణ**





**తణుకు,మేజర్ న్యూస్ :** తెలుగు వారు ఎక్కడ ఉన్నా తరతరాల నుంచి వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ మరింత అభివృద్ధి సాధించాలని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. సింగపూర్ తెలుగు సమాజం స్థాపించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సింగపూర్ మరీనా బే సౌండ్స్లో ఆదివారం నిర్వహించిన స్వర్ణోత్సవ వేడుకల్లో సింగపూర్ తెలుగు సమాజం మాజీ అధ్యక్షుడి హెూదాలో పాల్గొని మాట్లాడారు. సింగపూర్లో నివాసం ఉంటున్న ప్రవాసాంధ్రులు అంతా కలిసికట్టుగా తెలుగు సమాజాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసికెళ్లాలని ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆకాంక్షించారు.

## క్రెడిట్ కార్డు నుండి రూ.29 వేలు స్వాహా చేసిన సైబర్ నేరగాళ్లు

**ఏలూరు,మేజర్ న్యూస్ :** రెండో పట్టణ పరిధిలోని పెన్షన్ లైన్ ప్రాంతానికి చెందిన కే చార్లీ విలియమ్స్ స్థానికంగా చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. అతని క్రెడిట్ కార్డు నుండి 29 వేల రూపాయల అతను ఏ విధమైన ట్రాన్సాక్షన్స్ చేయకుండా అపహరణకు గురయ్యాయి.

సైబర్ నెరగాళ్లు తన ఖాతా నుండి డబ్బులు దొంగిలించారని గుర్తించిన బాధితుడు టూ టౌన్ పోలీసుల కు ఫిర్యాదు చేశాడు.

# ప.గో.జిల్లాలోనే గణపవరం మండలం

**– ఆందోళన వద్దు – కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ హామీ**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** గణపవరం మండలం పశ్చిమ గోదావరి జిల్లాలోనే కొనసాగుతుందని, జిల్లాల పునర్వ్యవస్థీకరణలో మారుస్తారనే ఆందోళన చెందవద్దని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ గణపవరం మండల ప్రజాప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఆదివారం గణపవరం మండలానికి చెందిన వివిధ వ్యాపార సంఘాలు,రాజకీయ పార్టీల నాయకులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు భీమవరం నరసయ్య అగ్రహారంలోని కేంద్ర మంత్రి నివాసం వద్ద శ్రీనివాస వర్మను కలిసి తమ ఆందోళనను వెల్లడించారు. ఏలూరు కంటే భీమవరం విద్య, వైద్య ,వ్యాపార పరంగా తమకు అనుకూలంగా దగ్గరగా ఉంటుందనిఅన్నారు. త్వరలో జరగబోయే జిల్లాల పునర్వ్యవస్థీ కరణలో కూడా ఇటువంటి మార్పులు చేయకుండా పశ్చిమగోదావరి జిల్లా భీమవరం డివిజన్ పరిధిలో ఉన్న గణపవరం మండలాన్ని యథాతథంగా ఉంచాలని గణపవరంమండలంలోని 25 పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు,జడ్పిటిసి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు చేసిన ఏకగ్రీవ తీర్మాన ప్రతులతో కూడిన వినతిపత్రాన్ని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మకు అందజేశారు. గణపవరం మండల రెవెన్యూ, పోలీస్ వ్యవస్థ కూడా భీమవరం డివిజన్ పరిధిలోనే కొనసాగేలా చూడాలని వారు కోరారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ గణపవరం మండలాన్ని పశ్చిమగోదావరి జిల్లాలోనే ఉంచాలనే ప్రజల డిమాండ్ కు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని వారికి హామీ ఇచ్చారు. వెంటనే జిల్లా కలెక్టర్ నాగరాణికి ఫోన్‌లో అదే విషయాన్ని తెలిపారు. రెండు రోజుల్లో గణపవరం వాసులకు మద్దతుగా లిఖితపూర్వకంగా లేఖను జిల్లా యంత్రాంగానికి, ప్రభుత్వానికి కూడా పంపిస్తానని తెలిపారు. కేంద్రమంత్రి కలిసిన వారిలో గణపవరం మండలం టిడిపి అధ్యక్షులు ఇందుకూరి రామకృష్ణంరాజు, మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షులు ముత్యాల వేణుగోపాలకృష్ణ, వైఎస్ఆర్సిపి నాయకులు నడింపల్లి సోమరాజు,బిజెపి నేతలుకూనిరెడ్డిసోమేశ్వరరావు, రామలింగ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతపాటి హరికుమార్ రాజు, పెద్ద సంఖ్యలో సర్పంచులు, ఎంపీటీసీలు,ఆటో యూనియన్ నాయకులు ఉన్నారు.

# దేశ ప్రజల ఆర్థిక భద్రత సేవలో 69 సంవత్సరాల ఎల్ఐసి



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ : దేశ ప్రజల ఆర్థిక భద్రత సేవలో 69 సంవత్సరాలుగా జీవిత బీమా సంస్థ ఉందని ఎల్ఐసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘనాయకులు గరికిపాటి బాపయ్య శర్మ అన్నారు. సెప్టెంబరు1, బీమా వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. గడచిన 69 సంవత్సరాలుగా దేశప్రజలకు ఆర్థిక భద్రత, ప్రభుత్వాలకు లక్షల కోట్ల రూపాయలు చేయూత నిస్తూ ప్రభుత్వ రంగ అగ్రగామి ఆర్థిక సంస్థగా జీవిత భీమాసంస్థ అభివృద్ధి చెందిందన్నారు.

1956లో రూ5 కోట్ల పెట్టుబడితో ప్రారంభించిన ఎల్ .ఐ.సి.ఈనాడు 54 లక్షలకోట్ల ఆస్తులతో ప్రపంచ స్థాయి బీమా సంస్థగా ఉందన్నారు. బీమా ప్రీమియంపై జి ఎస్. టి. ని తొలగించాలన్నారు. ఎల్.ఐ.సి.ని మరింత పటిష్టంగా అభివృద్ధి చేసి,కాలాను గుణంగా ఉద్యోగుల భర్తీ, మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రభుత్వం మరింతగా ప్రోత్సాహించాలన్నారు.

# కలిసికట్టుగా పోరాడుదాం - జిల్లా కేంద్రాన్ని సాధిద్దాం





**– నర్సాపురంను తాకట్టు పెట్టి తీర ప్రాంతానికి తీరని అన్యాయం చేశారని విమర్శలు**

**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర విభజన హక్కుచట్టం అమలులో భాగంగా కొత్త జిల్లాల ఏర్పాటులో గత పాలకుల స్వార్థ ప్రయోజనాలకు నర్సాపురం ను తాకట్టు పెట్టి తీర ప్రాంతానికి తీరని అన్యాయం చేశారని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన అఖిల పక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రం సాధన కోసం అఖిల పక్షం నకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జిల్లా కేంద్రం విషయంలో నర్సాపురం నకు జరిగిన అన్యాయం ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ల దృష్టికి తీసుకు వెళ్తానని, అఖిల పక్ష నేతలను కూడా తీసుకెళ్లి మాట్లాడిస్తానని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ లో ఉన్న పలువురు మంత్రులతో ఈ విషయాన్ని చర్చించడం జరిగిందన్నారు. ప్రతీ పార్లమెంటు నియోజక వర్గం ను ఒక జిల్లాగా ప్రకటించారని,గత వై సీ పీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ ప్రక్రియ లో నర్సాపురం గాకుండా భీమవరంను ప్రకటించడం దురదృష్ట కరం అన్నారు. కొత్త జిల్లాలుపై వస్తున్న పిర్యాదులు పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం మంత్రులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసిందని, ఇది మనకు మంచి అవకాశం అని,ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నర్సాపురంను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడానికి అన్ని విధాలుగా అనువైన ప్రాంతంగా అభివర్ణించారు.జిల్లా కేంద్రం సాధన కోసం చేపట్టిన ఉద్యమంలో మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడులతో బాటు వ్యవసాయ, భవన నిర్మాణ కార్మికులు సైతం ఉద్యమంలో భాగస్వాములయ్యారని గుర్తు చేశారు. అఖిల పక్షంకు అందుబాటులో ఉంటూ అన్ని విధాలుగా అండగా ఉండటమే గాకుండా ప్రభుత్వం పరంగా చేపట్టాల్సిన కార్య క్రమంలను చేపడతానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా నర్సాపురం ను సాధిస్తే నర్సాపురం నియోజకవర్గం నకు శాశ్వత ఎమ్మెల్యే నాయకర్ ఉంటారని తేల్చి చెప్పారు. నాయకర్ సారథ్యంలో నర్సాపురం జిల్లా కేంద్రంగా రానుందని ఆశాభావం వ్యక్తంచేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రసాదరాజు నియోజక వర్గం ప్రజలకు తీరని అన్యాయం చేశారని మండి పడ్డారు.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు. నెక్కంటి సుబ్బారావు,కూటమిపార్టీలతో బాటు,సిపీఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, న్యాయవాదులు,విద్యా,వర్తక వ్యాపార సంఘాలు, భవన నిర్మాణ కార్మికులు సంఘం తదితర సంఘాల నాయకులు పాల్గొని ఉద్యమంలో భాగస్వాములు అవుతామని ప్రకటించారు.

# లోన్ యాప్‌ల వేధింపులు, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు

**– ప్రజలకు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ సూచనలు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** సైబర్ నేరగాళ్ల మోసాలు రోజు రోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కొన్ని ముఖ్య జాగ్రత్తలు పాటించాలి అని,లోన్ యాప్ వేధింపుల నివారణ అత్యవసర అవసరానికి సరైన గుర్తింపు ఉన్న బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థల నుండే రుణాలు తీసుకోవాలని జిల్లా ఎస్పి కె.ప్రతాప్ శివ కిషోర్ ప్రజలకు సూచించారు. అనధికారికంగా పనిచేసే యాప్స్ నుండి దూరంగా ఉండాల్సిన అవసరం ఉంది.ఆ యాప్‌కు లైసెన్స్, గవర్నమెంట్ గుర్తింపు ఉందో లేదో పరిశీలించండి. రుణ యాప్ డౌన్‌లోడ్ చేయేముందు ప్లే స్టోర్‌లో రివ్యూస్, రేటింగ్‌లను పరిశీలించండి. అనుమానం కలిగిన యాప్స్ వాడొద్దు. వ్యక్తిగత వివరాలు, ఫోటోలు, కాంటాక్ట్స్ యాప్‌లకు ఇవ్వడం వలన వేధింపులకు గురికావచ్చు. సైబర్ నేరాల నివారణ కీలక సూచనలు అపరిచిత వ్యక్తులు పంపిన లింక్స్, మెసేజీలు, వాయిస్ కాల్స్‌కి స్పందించొద్దు. ఫిషింగ్ స్కామ్స్ నుండి అప్రమత్తంగా ఉండండి. ఓటిపిలు, వ్యక్తిగత డేటా, పాస్వర్డ్స్ ఎవరూ అడిగినా ఇవ్వవద్దు. డిజిటల్ రూపాయిలో పొందిన సమాచారం నిజమైనదా కాదా చెక్ చేయకుండా వివరాలు ఇవ్వకండి. స్విగ్గి,జమోటో లేదా ఇతర డెలివరీ కంపెనీలు పేరుతో వచ్చిన కాల్స్‌కి స్పందించకుండా, సంబంధిత అఫీసియల్ అప్లికేషన్ల ద్వారా ఖచ్చితంగా నిర్ధారించాలి.బాధితులు తక్షణం చేయవలసిన చర్యలు మోసపోయిన ప్పుడు వెంటనే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలి. సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు అధికారిక వెబ్‌సైట్ www.cybercrime.gov.in రిపోర్ట్ చేయండి ఒత్తిడి, బెదిరింపులు ఎదురైనప్పటికీ బెదిరిపోకుండగా తక్షణమే 1930కి సమాచారం అందించిన ఎడల పోలీసుల సహాయ సహకారాలు అందిస్తారని జిల్లా ఎస్పి పేర్కొన్నారు.

# శాంతి,సౌభ్రాతృత్వంతో పండుగలు జరుపుకోవాలి

**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**






**భీమవరం,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు ఆదివారం జిల్లా కలెక్టర్ ,పీస్ కమిటీ చైర్మన్ అధ్యక్షతన శాంతి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లాకు ప్రశాంతమైన జిల్లాగా పేరు ఉందని, ఇకముందు కూడా ఇదే విధంగా ఉండాలని ఆకాంక్షించారు.పండుగ పర్వదినాలను కుల, మతాలకు అతీతంగా స్నేహభావంతో అందరూ కలిసికట్టుగా జరుపుకోవాలని కోరారు. హిందువుల తొలి పండగ వినాయక చవితి నుండి ప్రారంభమవుతుందన్నారు.

ప్రస్తుతం వినాయక విగ్రహాల నిమజ్జనం కార్యక్రమం కొనసాగుతుందని, ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాలను పూర్తి చేసి గణపతి ఆశీస్సులు పొందాలన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, పీస్ కమిటీ వైస్ చైర్మన్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ పండగ పరవ దినాలను ప్రశాంత వాతావరణ నిర్వహించు కునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను కట్టుదిట్టంగా పూర్తి చేయడం జరిగింది అన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వినాయక మహోత్సవాలు ఏర్పాట్లు, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో ఇప్పటికే రెండు దఫాలుగా సమావేశాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఎలక్ట్రిసిటీ, ఫైర్, పోలీస్, రెవిన్యూ, పంచాయతీరాజ్ తదితర శాఖలకు తగు ఆదేశాలను జారీచేయడం జరిగింది అన్నారు. అందరూ సమన్వయంతో నిమర్జమాలను పూర్తి చేయాలన్నారు.జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు మాట్లాడుతూ అందరూకలిసికట్టుగా పర్వదినాలను నిర్వహించుకునేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి,ఆర్డీవోలు,కమిటీ మెంబర్లు దాసిరాజు, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఖతీబ్ కౌసర్ భానో,డీఎస్పీలు జైసూర్య,శ్రీవేద, డి.విశ్వనాథ్, డిపిఆర్ఓ, కమిటీ కన్వీనర్ టీ. నాగేశ్వరరావు,కమిటీ మెంబర్లు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.వి ప్రసాద్‌రెడ్డి, డిఎంహెచ్వో డాక్టర్ జి.గీతాబాయి, భీమవరం మున్సిపాలిటీ సహాయ కమిషనర్ రాంబాబు, జిల్లా దేవాదాయ శాఖ అధికారి, వివిధపార్టీల ప్రతినిధులు, వివిధ మతాల పెద్దలు, ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.